# మనసులో కలుపుమొక్క

-సి.ఎస్.చంద్రశేఖర్

ట్రైను దిగి ఆట లో గాయత్రీనగర్ చేరుకున్నాడు వెంకట్. చెల్లెలు రజని ఇల్లు కూడా తేలిక గానే కనుక్కొన్నాడు. మెట్లు ఎక్కగానే మేడ పైన మొదటి పోర్షన్ వాళ్లది. సూట్‌కేస్ క్రిందపెట్టి కాలింగ్‌బెల్ నొక్కి ఎదురుగా పిట్టగోడ నానుకుని నిలబడి ఉన్న ఆమెను చూశాడు.

ఆమె తెల్లగా, అందంగా ఉంది. వయసు ముప్ఫయి దాటి ఉండొచ్చు. ఆ కోణంలో నుంచి చూస్తే ఆమె స్లిమ్‌నెస్, ఫ్లిగర్, నడుము దగ్గర మలుపులు అతనితో ఆక ర్షించాయి. ఆమె ఎందుకో తల తిప్పి వెంక ట్‌ని చూసింది. వెంకట్ చటుక్కున తల త్రిప్పుకుని మళ్లీ కాలింగ్‌బెల్ నొక్కాడు.

ఆమె నవ్వు ఆపుకొంటూ అతని దగ్గర కొచ్చి "రజని ఊర్లో లేదు" అంది. అప్పుడు తలుపునకు అడ్డంగా ఉన్న కర్టెన్ పక్కకు లాగి చూస్తే బయట తాళం కనపడింది. ఛీ.. తనొక ఫూల్. అందమైన ఆడది కనబడేసరికి కనీసం కర్టెన్ జరపాలని కూడా ఆలోచించ కుండా గుడ్లప్పగించి చూస్తూ నిలబడ్డాడు.

"రజనితో నిన్న ఉదయమే ఫోన్లో మాట్లా డాను. తను ఊరికి వెళుతున్న విషయం నాతో చెప్పలేదే!" అన్నాడు ఆమెతో.

"తనకూ తెలియదు. వాళ్ల అత్తగారికి ఆరోగ్యం బాగాలేదని కబురొచ్చింది. తప్పనిసరై వెళ్లింది. మీరొస్తారని చెప్పి కీస్ ఇచ్చి వెళ్లింది. ఉండండి తెస్తాను" అంటూ ప్రక్క పోర్షన్‌కెళ్లి కీస్ తెచ్చి తలుపు తీసింది. ఆమెను వెనుక నుంచి అనుసరిస్తూంటే అతనిలో కొంటె ఆలోచనలు మొదలయ్యాయి.

ఇల్లంతా చూపించి "గీజరుంది. మీరు స్నానం చేసి మా ఇంటికి రండి. మీకోసం టిఫిన్ రెడీగా ఉంచాను. చూశారుగా. ప్రక్క పోర్షనే మాది" అని చెప్పి వెళ్లిపోయింది.

ఇల్లు బాగా కట్టారు. రజని గృహప్రవేశానికి పిలిచింది. కాని తను రాలేకపోయాడు. నిజానికి రజని తన చిన్నాన్న కూతురే అయినా తనని సొంత అన్నలా చూసుకుంటుంది. తన చిన్నాన్నకి ఇద్దరూ కూతుర్లే కావడం వల్ల వాళ్లిద్దరికీ తనంటే విపరీతమైన అభిమానం. తనూ వాళ్లను సొంత చెల్లెళ్లకన్నా ఎక్కువగా అభిమానిస్తాడు.

స్నానం చేసి మంచి డ్రెస్ సెలక్ట్ చేసుకుని వేసుకున్నాడు. ఆమె ఇంటిముందు నిలబడి "హలో ఏమండీ" అన్నాడు.

"రండి" అంటూ లోపలికి ఆహ్వానించింది. వాళ్ల ఇల్లు కూడా చక్కగా నీట్‌గా ఉంది.

"కూర్చోండి" డైనింగ్ టేబుల్ దగ్గరికి కుర్చీ లాగుతూ అంది.

"నాపేరు సావిత్రి. నేనూ, రజని క్లోజ్ ఫ్రెండ్సమి. తను మీగురించి ఎప్పుడూ చెప్తూంటుంది" అంటూ ప్లేటులో ఇడ్లీలు తెచ్చి అతని ముందు పెట్టింది.

చట్నీ వడ్డిస్తున్నప్పుడు ఆమె పైట కొద్దిగా తొలగడంతో కనిపించిన అందాలు వెంకట్‌ని ఇబ్బందిపెట్టాయి. సభ్యత కాదని తెలిసినా చూడకుండా ఉండలేకపోయాడు. ఆమె మాత్రం అదేం పట్టించుకోకుండా ఏదో మాట్లాడుతూనే ఉంది.

"మా ఆయన మెడికల్ రిప్రజెంటేటివ్. ఎప్పుడూ ఊర్లు తిరుగుతూ ఉంటారు. ఆయన ఉండి ఉంటే మీకు మంచి కంపెనీ దొరికుండేది" అంది.

'ఆయన ఊళ్ళో లేకపోవడంవల్లే అందమైన మీ కంపెనీ దొరికింది' అనుకున్నాడు మనసులో.



టిఫిన్ తిన్నాక కాఫీ ఇచ్చింది.

"మీరు మధ్యాహ్నం భోజనానికి ఇక్కడికే వచ్చేయండి"

"మధ్యాహ్నం మాకు లంచ్ వాళ్లే ఇస్తారు. రాత్రి కూడా ఏదో ఒక హోటల్లో తినేస్తానులెండి. మీకెందుకు పాపం శ్రమ"

"భలేవారే. ఇందులో శ్రమేముంది. మీరు రాత్రి భోజనానికి మాత్రం ఇక్కడికే వచ్చేయండి. మిమ్మల్ని హోటల్లో తిననిచ్చానని తెలిస్తే రజని నాతో మాట్లాడదు"

"అలాగే. మరి నేను వస్తాను" అంటూ బయటకు నడిచాడు.

దారిలో అతని ఆలోచనలన్నీ సావిత్రి గురించే. ఎంత అందంగా ఉంది. ఆమె నవ్వులో ఆకర్షణతోపాటు అమాయకత్వం కూడా ఉంది. నిజానికి తను అయిష్టంగానే తప్పనిసరై వచ్చాడు ట్రైనింగ్‌కు. అంతా తన మంచికే జరిగింది. రజని ఊళ్లో లేకపోవడం ఒక అదృష్టమైతే, సావిత్రి భర్త కూడా టూర్లో ఉండడం మరో అదృష్టం. సావిత్రి కొసరి కొసరి వడ్డించింది. పిల్లలు లేరని చెబుతున్నప్పుడు ఆమె ముఖంలో బాధ కనబడింది.

అడల్ట్స్ ఓన్లీ కథ! A

"మీకు బెండకాయ వేపుడు చాలా ఇష్టమట కదా. అందుకే అదే చేశాను"

"మీకు రజని చెప్పిందా?"

అవునన్నట్టు తలూపింది.

"ఇంకా ఏం చెప్పింది నాగురించి" కుతూహలంగా అడిగాడు.

"మీరు చాలా మంచివారని మీ భార్యను చాలా ప్రేమిస్తారని. బంధువర్గంలో మీకు మంచి పేరుందని చెప్పింది మీరు చాలా సెన్సిటివ్ అని. మంచి క్రికెట్ ప్లేయరని చెప్పింది"

"మీ భార్య చాలా అదృష్టవంతురాలు" మళ్ళీ తనే అంది.

"ఎందుకు?"

"ప్రతి ఆడదీ కోరుకునే లక్షణాలన్నీ మీలో పుష్కలంగా ఉన్నందుకు"

"నిజానికి నేనే అదృష్టవంతుడ్ని. నా మంచిని గుర్తించిన మనుషులు నాకుండడం వల్ల"

"అన్నట్టు రజని మధ్యాహ్నం ఫోన్ చేసింది. వాళ్లత్తగారికి ఇప్పుడు కొంచెం బాగుందట. సోమవారం ఉదయం వస్తానని చెప్పింది"

"పోనీలెండి. ఒక టెన్షన్ తగ్గింది"

"మిమ్మల్ని బాగా చూసుకోమని చెప్పింది"

"చూసుకుంటున్నారుగా" అన్నాడు నవ్వుతూ.

ఆ రాత్రి అతనికి తొందరగా నిద్రపట్టలేదు. అప్పుడు గుర్తొచ్చింది. అతను ఆ రోజంతా భార్య, పిల్లల్ని తలుచుకోలేదని. 'మోహం ఎంత చెడ్డది? ప్రేమల్ని కూడా మరిచేలా చేస్తుంది' అనుకున్నాడు. వెంటనే అతని ఆలోచనలు సావిత్రి వైపు మళ్లాయి. తను ఒకడుగు ముందుకు వేసి ప్రయత్నిస్తే? అసలే భర్తకు రోజులకొద్దీ దూరంగా ఉంటూ విరహవేదన అనుభవిస్తూ ఉంటుంది. తను ప్రయత్నిస్తే తప్పకుండా ఫలితం ఉంటుంది. అయినా తనేమిటి ఇలా మారిపోయాడు. భార్యను తప్ప మరో స్త్రీని కోరనివాడు, నైతిక విలువలకు గౌరవం ఇచ్చేవాడు ఈనాడు ఇలా ఆలోచిస్తున్నాడు. 'ఇంటెగ్రిటీ ఈజ్ లాక్ ఆఫ్ ఆపర్చునిటీ' అంటారు. అది తన విషయంలో నిజమవుతున్నది.

చాలా ఆలస్యంగా నిద్రపట్టింది వెంకట్‌కి.

★ ★ ★

వెంకట్ ఆ ఊరికి వచ్చి రెండురోజులైంది. మర్నాడు శనివారం సాయంత్రానికి ట్రైనింగ్ అయిపోతుంది. "ఈరోజు ఎలాగైనా సావిత్రితో ఆ అనుభవం పొందాలి" అనుకున్నాడు.

టిఫిన్ తిన్నాక సావిత్రితో అన్నాడు "సాయంత్రం సినిమాకు వెళ్తున్నాను. కాబట్టి రావడానికి లేటవుతుంది. నేను ఎక్కడో ఒకచోట భోజనం చేసి వస్తాను"

"లేటైనా ఫర్వాలేదు. రండి. నాకేం ఇబ్బంది లేదు. ఏ సినిమాకు వెళ్తున్నారు?" అంది.

## నంబర్లపై నమ్మకం లేదు

పెదవులతో కవ్విస్తూ నవ్వడంలో సిమ్రాన్‌కి సాటిలేరు. ఆమె అందం ప్లస్ ఆకర్షణంతా ఆ నవ్వుల పెదవి సొంపులో ఉందని ఆమె అభిమానులు ముక్తకంఠంతో ఘోషిస్తారు. నెంబర్ వన్ లాంటి నంబరింగ్‌ల మీద నాకు ఆశలు లేవు. ఇండస్ట్రీలో నాకంటూ ఒక ప్రత్యేక స్థానం వుంటే చాలు. అసలు ఈ చిత్రసీమే విచిత్రసీమ. ఎన్నెన్నో విచిత్రాలు జరుగుతుంటాయి. ఏ తారకైనా విజయాలు-అవకాశాలు వుంటే చాలు-అంటుంది సిమ్రాన్.

'పరవశం' సినిమా తర్వాత సిమ్రాన్‌ని ఏ నిర్మాతా పలకరించడంలేదట. ఆమె లక్ ఎలా ఉందో మరి!

-మానస



"నువ్వు నాకు నచ్చావ్" ఆమెనే చూస్తూ అన్నాడు.

"నేను మావారితో చూశాను. చాలాబాగుంది. వెళ్లిరండి. అన్నట్టు మావారు రేపు సాయంత్రం వస్తున్నారు" అంది సంతోషంగా.

రాత్రి కావాలనే ఆలస్యంగా వచ్చాడు ఇంటికి. కాలింగ్‌బెల్ శబ్దం విని తలుపు తీసింది.

"రండి" అని ఆవులిస్తూ లోపలకి నడిచింది. నిద్ర నుంచి లేచిందామె. దుస్తులన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి. అతని మరో ఆకలి మరింత పెరిగింది.

భోజనం వడ్డిస్తూ "సారీ. నాకే తెలియకుండా నిద్ర పట్టేసింది" అంది.

"ఫర్వాలేదండి. అందుకే నేను బయట తింటానని చెప్పాను. మీరు వినరంటారు. మీరు భోంచేయలేదేం"

"నేను ఎనిమిది గంటలకే తినేశాను"

"ఫర్వాలేదు. కొద్దిగా తినండి. కంపెనీ కోసం"

"ఓకె. మీకోసం కొద్దిగా మజ్జిగ తాగుతాను" అంటూ గ్లాసులో మజ్జిగ పోసి ఉప్పు కోసం వంటింట్లోకి వెళ్లింది. అదే అదనుగా తన జేబులోంచి పొట్లం తీసి అందులోని పొడిని మజ్జిగలో కలిపేశాడు. త్రాగిన వెంటనే నిముషాల్లో నిద్రపట్టే మందు అది. ఇంటికి వచ్చేముందు మెడికల్ షాపులో కొన్నాడు.

తను రెండేళ్లు పనిచేసిన మెడికల్ రిప్రజెంటేటివ్ ఉద్యోగం కొన్ని మందుల ఉపయోగాలు నేర్పింది. అది తను ఇప్పుడు ఉపయోగిస్తున్నాడు. ఈ మందు వల్ల సావిత్రికి తనను ఎవరు అనుభవించారన్న విషయం తెలియదు. అనుమానం తనపైనే వచ్చినా నిరూపించలేదు. అసలు బయటికి చెప్పుకోలేదు. రజనితో అసలు చెప్పదు. తన మంచితనం చెక్కు చెదరకుండా ఉంటుంది' తన తెలివితేటలకు తనే ముచ్చటపడ్డాడు వెంకట్.

భోజనం చేశాక తనింట్లోకి వచ్చి టీవీ చూస్తూ కూర్చున్నాడు. అరగంట తరువాత సావిత్రి ఇంట్లోకి వెళ్లాడు. తలుపు కూడా వేసుకోకుండా మంచంపై పడుకుని నిద్రపోతూంది. చెదిరిన పైట అతని మనసును చుట్టివేస్తే- మోకాలు పైకి లేచిన చీర అతని మతి పోగొట్టింది. టైం చూశాడు. పదిన్నర.

ఇంకో అరగంట ఆగితే అందరూ నిద్రపోతారు. అప్పుడు సావిత్రి ఒకవేళ నిద్ర

లేచి ప్రతిఘటించినా ఎవరికీ వినబడదు. అంతవరకూ వేచి ఉండడం మంచిది అనుకుని అల్మారాలో ఉన్న డూప్లికేట్ కీస్ తీసుకుని బయటకు వచ్చి ఒక గడియ మాత్రం పడేలా తలుపు వేశాడు. వక్కపొడి తినాలనిపించి ఆ వీధిలోనే ఉన్న అంగడి వైపు నడిచాడు.

వక్కపొడి కొనుక్కొని తిరిగి వస్తుంటే గేటు దగ్గర క్రింది వాటా వాళ్ల అబ్బాయి తన స్నేహితునితో మాట్లాడుతూ ఉన్నాడు. 'ఖర్మ.. వీళ్లు కదిలేవరకూ సావిత్రి ఇంట్లోకి వెళ్లడానికి లేదు' అనుకున్నాడు. తన ఇంటి తలుపు తెరచి- తలుపు గడియ వేసి వరండాలో కూర్చున్నాడు వక్కపొడి నములుతూ. కిటికీలోంచి చల్లగాలి వీస్తూంది. వాళ్లు వెళ్లిపోవడం కోసం అసహనంగా వెయిట్ చేయసాగాడు.

ఇంతలో వాళ్ల మాటలు అతనికి వినిపించసాగాయి.

"ఒరేయ్ రవీ! ఇప్పుడు లోపలికెళ్లాడే- ఆయన ఇందాక మీ ఆంటీ ఇంట్లో నుండే బయటకు వచ్చాడు. మనిషి బాగున్నాడు. మీ ఆంటీకి ఈరోజు మంచి డిన్నర్"

"ఛ.. అలా మాట్లాడకు. ఆవిడ అటువంటి మనిషి కాదని నీకు ఇదివరకే చెప్పాను"

"నీలాంటి అమాయకులకి అందరూ మంచివాళ్లలాగే కన్పిస్తారు. నేను కనిపెట్టే యగలను ఎవరు ఎటువంటివారో"

"నీ ముఖం. ఏమిటి నీవు కనుక్కునేది? ఆవిడ మంచితనం గురించి, అమాయకత్వం గురించి మా వీధిలో ఉన్న అందరికీ తెలుసు. ఎవరికి ఏ కష్టమొచ్చినా ముందుంటుంది. ఆవిడ డబ్బు సహాయం, మనిషి సహాయం, మాట సహాయం, అన్నిటికీ ఆమె సిద్ధం. ఇంట్లో ఆడవాళ్లు ఏదైనా అవసరమొచ్చి ఊరుకి వెళితే వాళ్ల పిల్లలకు, భర్తలకు తనే వండి వడ్డిస్తుంది అటువంటివాళ్లు ఈ కాలంలో ఎంతమందుంటారు చెప్పు"

"ఒరేయ్ నీవు నాముందు ఇలా మాట్లాడుతున్నావు కానీ అంత అందమైన ఆడది ఒంటరిగా నీతో ఉన్నప్పుడు నీకు ఎలాంటి ఫీలింగ్స్ కలగలేదని చెప్పగలవా?"

"ఒకప్పుడు ఉండేవి. అన్నీ చెడు ఆలోచనలే. అయితే ఒకసారి మా అమ్మమ్మ పోయినప్పుడు మా అమ్మానాన్నా అందరూ ఊరికెళ్లారు. నా భోజనం, టిఫిన్, అన్నీ వాళ్లింట్లోనే. ఆ నాలుగు రోజుల్లో ఆవిడంటే గౌరవం పెరిగింది. ఆమెలో ఓ ఆడది కాక ఓ అమ్మ కనబడసాగింది. ఆవిడ గురించి చెడుగా మాట్లాడితే 'తల్లిపాలు త్రాగి రొమ్ము గుద్దడం' అంటారే. అంతకన్నా పెద్ద తప్పే అవుతుంది"

"అది సరే. మరి పరాయి మగాడికి వేళగాని వేళలో కూడా ఇలా సహాయం చేస్తుంది కదా ఎవరికైనా పాడుబుద్ధి వచ్చి ఆమెపై అఘాయిత్యం చేస్తే?"

"అదే నేనూ అప్పుడప్పుడూ ఆలోచిస్తూంటాను. బహుశా ఆవిడ మంచితనమే ఆమెని కాపాడుతూ ఉందేమో. అంతా పిలిచి అన్నం పెట్టిన వ్యక్తికి ద్రోహం చేస్తే వాళ్లకి పుట్టగతులుంటాయా? పైగా ఆమెకు ఎవరైనా ద్రోహం తలపెడితే రక్తం కళ్ల జూస్తాం మేం"

ఒక్కసారిగా ఒళ్ళు జలదరించింది వెంకట్‌కి. అసలే తప్పు చేస్తున్నానన్న భయం కొద్దిగా ఉంది. దానికితోడు వాళ్ల మాటలు అతన్ని ఆలోచింపచేశాయి.

యువకుడై కోరికలు ఉరకలు వేసే వయసులో కూడా సావిత్రి గురించి మంచిగా ఆలోచించాడు ఆ అబ్బాయి. మరి తను నలభై ఏళ్ళు వచ్చి అందమైన భార్య ఉండి, మరో నాలుగేళ్లలో పెళ్లికి సిద్ధమయ్యే కూతురుంది. పరాయి ఆడది. పైగా తనకు ఎంతో సహాయం చేసిన ఆడదాని గురించి ఎంత నీచంగా ఆలోచించాడు. ఆ అబ్బాయి అన్నట్లు ఆమె మంచితనమే ఈరోజు ఆమెను నాలాంటి రాక్షసుని బారి నుంచి కాపాడింది. తన కళ్ళు తెరిపించడం కోసమే బహుశా భగవంతుడు వాళ్లిద్దర్నీ అక్కడ ఉంచి ఉండొచ్చు

ఆ రాత్రి వెంకట్ సావిత్రి ఇంట్లోకి వెళ్లలేదు.

శనివారం సాయంత్రం ఇంటికి వచ్చేటప్పుడు సావిత్రికి మంచి చీర, రవిక కొనుక్కొని వచ్చాడు. అతను వచ్చేసరికి సావిత్రి భర్త వచ్చి ఉన్నాడు. పరిచయాలయ్యాక ఫ్రీగా మాట్లాడుకున్నారు ఇద్దరూ.

నిన్నగాని తను కొన్ని నిముషాలపాటు సుఖం కోసం తప్పుచేసి ఉంటే అసలు ఈ ఇంట్లో, ఈ వీధిలో అడుగుపెట్టే అర్హతే తనకుండేది కాదు. సావిత్రి తనెంత అసహ్యించుకుని ఉండేదో. 'భగవాన్. నీవు నాకు చేసిన సహాయం ఎంత గొప్పది' అనుకున్నాడు. మనసులో ఎప్పుడైతే చెడు ఆలోచనలు దూరమయ్యాయో అప్పట్నుంచీ అతనికి టెన్షన్ తగ్గింది. వాళ్ల కంపెనీ ఎంతో మధురంగా అనిపించింది.

రాత్రి తన ఊరికి బయలుదేరితే ఆ దంపతులిద్దరూ ఒప్పుకోలేదు. ఆ రాత్రి ఇంకా వాళ్లతోనే భోంచేసి ఆదివారం ఉదయం బయలుదేరుతూ సావిత్రికి చీరా, రవిక ప్రజంట్ చేశాడు.

"ఎందుకండీ ఇవన్నీ వద్దు. ప్లీజ్" అంటూ తీసుకోవడానికి నిరాకరించింది.

"అలా అనకమ్మా. అమ్మలా ఆదరించావు. చెల్లిలా చూసుకున్నావు. నేను రజనికే కాదు. నీకూ అన్నయ్యనేనమ్మా. దయచేసి వద్దనవద్దు. నా గుర్తుగా ఈ కానుక తీసుకో" కళ్లలో నీరు తిరిగింది పశ్చాత్తాపానికి సాక్షిగా.

మరీ బెట్టుచేయకుండా తీసుకుంది సావిత్రి.

వాళ్ల దగ్గర సెలవు తీసుకుని క్రిందికి రాగానే క్రింది వాటా అబ్బాయి రవి కనిపించాడు.

"హలో రవీ! ఎలా చదువుతున్నావు?" అన్నాడు.

"నాపేరు మీకెలా తెలుసు" ఆశ్చర్యంగా అన్నాడు రవి.

"మీ ఇంట్లో పిలుస్తూంటే విన్నాను" అని తన జేబులోని పెన్ను తీసి అతనికి బహూకరిస్తూ

"బాగా చదువుకో. మంచి కుర్రాళ్లకి మంచి భవిష్యత్తు ఎప్పుడూ ఉంటుంది" అన్నాడు.

అతని అభిమానానికి కారణమేమిటో అర్థం కాక "థ్యాంక్స్" అని మాత్రం అన్నాడు రవి.

తన మనసులోని గులాబీ తోటలో తనకు తెలియకుండానే పూచిన కలుపుమొక్కను వ్రేళ్లతోసహా పెకిలించి వేసిన సావిత్రి మంచితనానికి, రవి మంచి గుణానికీ కృతజ్ఞతలు అర్పిస్తూ భార్యాపిల్లల్ని చూడబోతున్నాననే ఉత్సాహంతో తన ఊరికి బయలుదేరాడు వెంకట్.

☆

## మిస్టర్ క్లీన్

మిస్టర్ ఇండియాలో మినీ నటుడు
ఇప్పుడు మాత్రం ఇరవై రెండేళ్ల పొడగరి
ఓన్లీ బ్లూ అండ్ బ్లాక్ ఇష్టపడే
ఇతను ఇప్పుడు భలే కలర్‌ఫుల్ హీరో
హాబీస్ ఏంటంటే...
హాలీవుడ్ సినిమాలు ఇంట్లో కూర్చుని చూడ్డం
అంటాడు
క్యారట్ జ్యూస్ మాత్రమే తాగే కరణ్‌నాథ్
కాక్‌టైల్ కాదుకదా కనీసం సిగరెట్ కూడా
ముట్టుకోడట.

-గీతా శ్రీనివాస్

